ఆదివారం అన్ని రోజులలాగ భళ్లుమని తెల్లవారిపోదు. క్రమము తప్పని కిరణమాలి ఆకాశాన ఎక్కి మిర్రిమిర్రి చూస్తున్నా విసుగనిపించదు. పైగా అతనిని చూసి కొంటెగా నవ్వాబుద్దేస్తుంది–

పరుగెత్తిపోయే కాలంతో అడుగుకలిపే అవసరం లేదు ఈరోజు. విశ్రాంతిగా — తెమ్మెరలా ప్రతి ఆదివారం ఓ పండుగలా సాగిపోతుంది! అందుకే 'జానెట్'కు ఆదివారం ఆనందంగ వుంటుంది.

'జానెట్' పడకపై అటు ఇటు దొర్లి తలఎత్తి చల్లగ వున్నచోట దిండుపై చెంపను ఆనించింది.

అంతలో అమ్మ 'అహల్య' జానీ, అంటూ పిలిచింది. అహల్య నల్లగవున్నా యింపైన స్వరం. మరోసారి పిలవాలి - పిలిపించుకోవాలని పలకలేదు జానెట్. అమ్మ పిలుపుకోసం ఎదురుచూస్తున్న జానెట్‌కి 'మౌతార్గన్' సంగీత తరంగాలు వీనులకి విందు చేశాయి.

ఆ పెదాల నొక్కులలో ఎంత నేర్పు! ఎంత కమ్మదనం. ఆ అధరాలను ఒక్కసారి వ్రేళ్ళతో... ఆ తలంపుకే సిగ్గు – బిడియం కలిగాయి. బాబోయ్! ఆతలంపు పాపమా? పూవుకు అంటివున్న తావిని ముక్కుదగ్గర వుంచి ఆఘ్రాణిస్తాము. ఓ అందమైన వస్తువును తాకిచూస్తేగాని తృప్తివుండదు. అందుకే అలా అనుకున్నాను' అని జానెట్ సరిపెట్టుకుంది.

ఈసారి శబ్దతరంగాలు మరీ దగ్గరగా వినవచ్చాయి. ఆపాటలో వూదేవాడి తొందర కానవచ్చింది. మెల్లిగా నిద్రలో నవ్వుకున్నట్లు నవ్వుకుంది.

"రూప్‌తేరా మస్తానా – ప్యార్ మేరా దీవానా–భూల్ కోయి హమ్ సేనా హోయేగ జానీ...జానీ...జానీ..."

చివర 'జానీ' అని స్పష్టంగ విని పూర్తిగ కళ్లు విప్పింది. తనేకాక మరెవ్వరైన వింటే?...గబుక్కున తల ఎత్తింది. అవతల మేడింటి అబ్బాయి 'డేవిడ్' ఎడంచెయ్యి ఎత్తి సలాం చేశాడు. ఒకప్రక్క ఆర్గన్ పెదాలమీద తిప్పుతూనే.


"ఈడేవిడ్ మరీ బరితెగించి పోతున్నాడు" అనుకుంటూ గిరుక్కున వెనక్కి తిరిగింది. అమ్మ పిలుపు ఎదురొచ్చి పలుకరించింది.

అప్పటికే టిఫిన్, కాఫీలు పూర్తిచేసి పేపరు పట్టుకొని వున్నారు జానెట్ నాన్న జోసఫ్ రెడ్డి! జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్.

"గుడ్ మార్నింగ్ పాప్పా" అంది.

"వెరీ గుడ్ మార్నింగ్" అంటూ వాచీ చూసుకున్నారు. పావుతక్కువ తొమ్మిది. "చర్చి ఎన్ని గంటలకి!" అన్నారు

జానెట్‌కి అప్పుడు జ్ఞాపకంవచ్చింది చర్చికి పోవాలని. కాని జానెట్‌కి చర్చికి పోవటంకన్నా



ఇంట్లోనేవుండటం ఇష్టం. "ఇంట్లోనే మనస్సులో దేవుణ్ణి ప్రార్థించుకుంటే సరిపోదా!" అనుకున్నా పాపంచేస్తున్నానా అని లోలోన చెంపలు వేసుకుంది.

అంతలో ప్రక్కింటి అమ్మాయి 'మెర్సి' (డేవిడ్ చెల్లెలు) బైబిల్ పట్టుకొనివచ్చింది. వాళ్ల నాన్న రెవెన్యూ ఇన్‌స్పెక్టరు. పెద్దవాడు డేవిడ్. బి. ఏ. ఫెయిల్ అవుతూనే వున్నాడు. చదువుమీద కంటే ఆటలు — పాటలు మీద శ్రద్ధ. స్వంత ఖర్చుల మీద పొరుగూర్లకి వెళ్లి ఫుట్ బాల్ ఆడి — పాటలు పాడి వస్తుంటాడు.

"మెర్సి మంచి పిల" అని మెచ్చుకొని యింగ్లీష్ బైబిల్ పట్టుకొని

"మీరిద్దరు వస్తారుగా నేను వెళ్తున్నా." అంటూ జోసఫ్ రెడ్డి చర్చిదారి పట్టారు.

జానెట్ స్నానాదులు ముగించి– కాంబినేషన్ చీర– జాకెట్టు మార్చి మార్చి కట్టి బయలుదేరేటప్పటికి పదిగంటలైంది,

అందరూ నిలబడి ప్రార్థన చేసేటప్పుడు గబుక్కున లోపలికి వెళ్లి చివర్లో నిల్చి

న్నారు పాస్టరు నెమ్మదిగ ప్రార్థన చేస్తున్నా ఆ కంఠధ్వని గంభీరంగా స్పష్టంగా వినవస్తూ వుంది.

మెర్సి తల దించుకొని కనుల చివర్లనుంచి అవలపక్క మగవాళ్ల వరుసలను చూసింది. గోడ పక్కన 'విక్టర్' తల వంచుకొని నిల్చున్నాడు. ఆ నిలుచున్న తీరు, భయభక్తులను వెల్లడి చేస్తుంది.

''విక్టర్'' అని మనస్సులో వుచ్చరించుకొని తాను కళ్లు మూసుకుంది.

కీర్తన పాడాక పాస్టరు ముందుకు వచ్చి ''ఈవారం ప్రభు సేవకుడు బ్రదర్ జాన్సన్ మీకు దేవుని వాక్యం వినిపిస్తారు!'' అని చెప్పారు.

పొట్టిగ నల్లగవున్న జాన్సన్ ఆల్టర్ దగ్గరకు వచ్చి మోకాళ్లమీద తనలో తాను ప్రార్థన చేసుకొని పైకి లేచాడు. తానెలా మారుమనస్సు పొంది తన పాపాలు దేవుని ఎదుట కడిగివేసుకొని దేవుని సేవకుడిగా మారింది సాక్ష్యం చెప్పాడు.

''దేవునియందు నాకెంతో ఆనందంగ వుందండీ — ఆత్మ ప్రశాంతంగ తృప్తిగ వుందండీ'' అని చెప్పి బైబిల్‌లోని కొన్ని వాక్యాలు చదువసాగాడు.

జానెట్ కి తననెవ్వరో గమనిస్తున్నారనిపించి ఆ వైపుకు చూసింది. డేవిడ్ నవ్వుతున్నాడు కళ్లు తమాషాగా కదిలించాడు. ఘనసభాయుతో ఉన్న డేవిడ్ ముఖం కళగా ఆకర్షణగా వుంది జానెట్ మందహాసంతో ''తప్పు కదూ!'' అన్నట్లుగా నోటిమీద ప్రేలుంచింది. తిరిగి చూపులు భర్తునిమీద నిలిపింది.

ఆయన క్రీస్తు చేసిన బోధనలను చదువుతున్నాడు.

''నరహత్య చేయవద్దు. నరహత్య చేయువాడు విమర్శకు లోనగునని పూర్వికులతో చెప్పబడిన మాట మీరు విన్నారుకదా. క్రీస్తు చెప్పిన దేమనగా తన సహోదరునిమీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును. తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పువాడు మహాసభకు లోనగును. 'ద్రోహి' అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును ... ...

వ్యభిచారము చేయవద్దని చెప్పబడినమాట మీరు విన్నారుకదా! ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును...''

ఆ వాక్యము వింటూ అప్రయత్నంగా డేవిడ్‌వైపు చూసింది. కళ్లపై చెయ్యి పెట్టుకొని తలవంచుకు కూర్చున్న అతన్ని చూస్తే జాలిలాంటిది కలిగింది.

''డేవిడ్‌ని పెళ్ళిచేసుకుంటే? ... బాగానే వుంటుంది'' అని తలచింది జానెట్.

చర్చి నుంచి వస్తుంటే మెర్సి అంది. ''జానీ! మా 'డేవ్' నిన్ను ఒక్కదాన్నే కలవదిస్తున్నాడు ప్రొద్దున్న పాటలు విన్నావు కదూ!''

''పాటలు పాడగానే పెళ్ళిళ్లు జరిగిపోతయా! ఈ కాలంలో ఎవర్ని కదిలించినా పెళ్ళంటే భయపడుతున్నారు. పెళ్ళాంని ఎలా సాకాలి? అని...''

''ఓ ... అదా! సబ్‌యినస్పెక్టరుగా ట్రైనింగుకి వెళ్తున్నాడు. ఆర్డర్స్ కూడా వచ్చాయి మరో సంవత్సరానికి భార్యని-వాడి పిల్లల్ని కూడ పోషించుకుంటాడు.''

''మరి ఆటలు-పాటలు యిక కట్టే!''

మెర్సి పక పక నవ్వి ''పోలీసు వాళ్లకి ప్లేయర్స్ కావాలి. అందుకే సెలక్టు చేసుకున్నారట.''

''బాగుంది...!'' అంటూ జానీ నవ్వింది.

ఇంట్లోకి వెళ్తూనే ''అమ్మా! మెర్సి వాళ్ల డేవ్ సబ్‌యినస్పెక్టరు ...'' అంటూ చీర మార్చుకోను గదిలోకి వెళ్ళింది జానెట్. అహల్య తక్కిన మాటలు కొరకు ఎదురు చూసింది. జానీ పూర్తిగా ఏ సంగతి చెప్పదు కొంత చెప్పేసి విన్నవాళ్లని వూహించుకోమన్నట్లు వెళ్లిపోతుంది. ఏ మాట పూర్తిగా విపిగ్గా చెప్పదు. పట్టుమని పది మాటలు చెప్పలేదు. ఎప్పుడూ పడుకొని ఆలోచించమంటే గంటలే కాదు రోజులే దొర్లించి వేస్తుంది. ''కూతుర్ని ఎం. ఎ. చేస్తానన్నారు. కాని యిది చదివే రకంగ కనపడలేదు. ఈ చదువులు దేనికి వున్నది ఒక్క ఆడపిల్ల. పెళ్ళి చేస్తేసరి...'' అని అనుకొన్న అహల్య భర్తతో తన ఆలోచనలన్నీ చెప్పేసింది.

''జానెట్ ఎంతవరకు చదవగలిగితే అంతవరకు చదివిస్తాను'' అన్నారు జోసఫ్ రెడ్డి.


''మీరు చదివిస్తూ వుంటే అది చదువుతూనే వుంటుంది'' అని తన మనస్సులో మాట బయట పెట్టింది.

''ప్రక్కింటి డేవిడ్ మంచి పిల్లాడు. చక్కగా పాడుతాడు. సబ్‌యిన్‌స్పెక్టరు అవుతాడు...వుండండీ! నా మాట పూర్తిగ వినండి. అమ్మా, నాన్న ఇద్దరూ సంపాదిస్తున్నారు. యాభైవేలు చేసే ఆ ఇల్లు స్థలం అబ్బాయికే. ఒక్కడే కొడుకు... మనింటి ప్రక్కనే వుంటుంది మన అమ్మాయి మంచి చెడు చూసుకోవచ్చు!'' అని ఆశతో భర్తవైపు చూసింది అహల్య.

అతను నొసలు చిట్లించి ''తెలివి వుండే మాట్లాడుతున్నావా? వాళ్లదేకులం?...... మనలా వాళ్లు కన్వర్ట్స్ కాదు.''

''మన మతం వాళ్ల మతం ఒక్కటేగా''

''కులం... ఏం కులమో! ఏమో!వాళ్లతో



## పగతీర్చుకున్న ప్రళయం !

ఈస్టరన్ (తూర్పు విభాగం) టర్కీకి చెందిన లీస్ అనే వూళ్లో సెప్టెంబరు రెండో వారంలో సంభవించిన ప్రళయం చాలా భయంకరంగా జనం మీద పగ తీర్చుకుందట. ఎనిమిది వేల జనాభా వున్న ఆ వూళ్లో సుమారు మూడు వేలయిదొందల మంది యీ భూకంప ఫలితానికి ఆహుతైపోయారట. మసీదుల్లో ప్రార్థనలు చేసుకుంటున్నవారు ఇళ్లలో వున్నవారు, కొట్లల్లో వున్నవారు ఎక్కడి వారక్కడ భూస్థాపితమై పోయారట. సైనిక దళాలు సుమారు పదిహేనువందల శవాలను బయటికి లాగారట. ఇంకా దొరకాల్సినవి రెండువేలపై నున్నాయట.

## సినిమా నెగటివ్‌ల దొంగతనం!

మూడు హాలీవుడ్ చిత్రాల పూర్తి నెగిటివ్ ఫిలిములు రోమ్ టెక్నికలర్ లాబరేటరీలోని రిఫ్రిజిరేటెడ్ సెల్స్‌లో దాస్తే, అవి ఎవరో ఎత్తుకుపోయారట. ఆ చిత్ర నిర్మాతలు లబో దిబో మంటున్నారట. చిత్రాన్ని మళ్లీ తియ్యాలంటే డబ్బే గాక నటుల సహకారం కూడా దుర్లభమని వారు వాపోతున్నారట. ఫెడరికో ఫెలిన్స్ "కాసినోవా"తో సహా మొత్తం 86 రీళ్లు పోయాయట. ఇంతవరకూ యీ రకం చౌర్యం లేదని యిది కొత్తతరహా "కిడ్నాపింగ్" అని వీరంతా అన్నారట.

## పిల్లలూ తస్మాత్ జాగ్రత్త !!

న్యూయార్క్‌కు చెందిన 31 ఏళ్ల బార్బరా బోసర్ అనే ఆవిడకు 1966 లో వివాహమైన ఆనక వో కూతురు పుట్టిందట. ఆ తరువాత యీ ఏడు మార్చి మూడో తేదీన వో కొడుకు పుట్టాడట. ఈ పిల్లడిని ఆమె అసుపత్రికి తీసుకువెళితే అక్కడి డాక్టర్లు పిల్లాడికి చేతి ఎముక విరిగిందని పసిగట్టి చికిత్స చేశారట. బార్బరాబోసర్ ఫ్యామిలీ డాక్టరుకు కుర్రాడి ఆరోగ్యంమీద అనుమానం వచ్చి తల్లినీ పిల్లాడు ఆంతోనిని మరో ఆసుపత్రికి తానే పంపాడట. అక్కడ జరిగిన ఎక్స్‌రే పరీక్షలో ఆ పసివాడి పక్క ఎముకల్లో కొన్ని ఎముకలు , కాలు ఎముకలు వగైరాలు కూడా విరిగినట్టు తేలిందట. ఇదేమని ఆ తల్లిని నిలదీస్తే ఆమె తానా పసివాణ్ణి పక్క మీద దురుసుగా పడేస్తున్నట్టు, తేవదీయాల్సి వచ్చినప్పుడు కాలు దొరకపుచ్చుకు లాగుతున్నట్టు ఒప్పుకుందట. పిల్లాడిని అంత అమానుషంగా బాధించి తత్ఫలితంగా ఆ పసివాని ఎముకలన్నీ విరగడానికి బాధ్యురాలైన ఆ తల్లిని కోర్టులో హాజరు పరచి విచారించారట. జడ్జిగారు ఆమెకు కారాగార శిక్ష విధిస్తే యీ నేరానికి వో పద్దెనిమిది నెలలు శిక్ష విధించడం వల్ల ఏ ప్రయోజనమూ వుండదని పసిపిల్లలనంత నిర్లక్ష్యంగా చూసే తల్లులకిది గుణపాఠమవ్వదని సీనియర్ సోషియల్ ఆఫీసరొకాయన అన్నారట— ఆనక! ! తెలీదేముందో!

---

ఏ రకం రక్తం వుందో" అసహ్యంగా ముఖం పెట్టాడు జోసఫ్ రెడ్డి.

అహల్య యిక మాట్లాడలేక పోయింది. ఆ యింట్లో వాళ్లందరు తనకు ఇష్టమే! మెర్సి పసిపిల్లలా నవ్వుతుంది. మెర్సి తల్లి మేరి. దయగ మాట్లాడుతుంది. చదువు- సంస్కారమేగాక సంపద వుంది. మరింకేం కావాలో! మరి కంటికి కనపడని కులం కావాలంట. ఇంత చదువు చదివి – పైగా మతం పుచ్చుకుని క్రైస్తవుడిగా జీవిస్తూ మధ్యలో కల్పించుకున్న కులం లేదంటూ రేమిటి? మనిషి మనస్సు కుక్కతోక వంటిది. అది మార్చటం ఎవ్వరితరమూ కాదు. అక్కసుగా అనుకొంది అహల్య.

* * *

అలాటి ఆదివారాలు గడుస్తూనేవున్నాయి.

జానెట్ బి. ఏ. ముగించింది. మెర్సి మెడిసిన్ చదువుతున్నది.

డేవిడ్ నిర్మల్‌లో పనిచేస్తున్నాడు.

ట్రైనింగ్‌కి వెళ్లినప్పటినుంచి డేవిడ్‌ని చూడనేలేదు జానెట్. బి. ఏ. కొరకు పొరుగూరి హాస్టల్లో వుండింది. ఒకరికొకరు తటస్థపడనేలేదు.

ఎంతలోకి పరుగెత్తుతుంది కాలం! ఇంటిముందున్న వేపచెట్టును చూస్తూ అనుకొంది జానెట్.

ఆకులన్నీ పండబారి ఏ క్షణంలో రాలిపోతామోనన్నట్లు వున్నా సూర్యకిరణాలు పడి ఎర్రగ కోటి రూపాయలు విలువచేసే చాండిలియర్‌లా వుంది వేపచెట్టు,

ప్రకృతిని చూస్తూ దేవుని సృష్టిని ఆనందిస్తూ భగవంతుని ధ్యానించ గలిగితే, పొడుగాటి గౌను వేసుకొని ఆవేశంతో బోధించిన మత గురువు యింట్లో సిగరెట్లు తాగుతూ మద్యపానం సేవించటం చూసి మనసు చివుక్కుమంది.

రాజకీయాలు చర్చిలవరకు వచ్చి రెండుగా చీలారు. ప్రొద్దున ఒక పార్టీ చర్చిలో ప్రార్థన జరిపితే, సాయంత్రం మరోపార్టీ.

చర్చి మాది అంటె మాది అని తగవులాడుకొని కోర్టులకెక్కారు. అందులో నుంచి మరో గ్రూపు బయలుదేరింది. అక్కడక్కడ స్వంత ప్రార్థనా మందిరాలు వెలిశాయి. ఒక్క మతంలోనే ఇన్ని చీలికలా!

రోమన్ కాథలిక్కులు – క్రీస్తునినమ్మిన వారిని చిత్రహింసలకు గురిచేశారు. అత్మీయారాధకుల ఎముకలు విరిగేదాకా బాదించి – ఆ ఎముకలు తిరిగి కట్టుకునేదాక చికిత్సచేసి మరలా ఆ ఎముకలను విరగ్గొట్టేవారు.

అప్పుడు దేవుడు ఏమనుకొని వుంటారు. మానవుల మహత్కార్యాలకి నవ్వుకొని వుంటారు.

జానెట్–మానవుల మూర్ఖత్వం గురించి ఆలోచిస్తూ లోనికివచ్చినవారిని చూడనేలేదు.

దగ్గరలో నాన్న గొంతు విని వులిక్కిపడింది.

"మై డాటర్ జానెట్, బి. ఏ" అని ప్రక్కనవున్న అతన్ని పరిచయం చేస్తుంటే

## కుక్కతోక

పైట సర్దుకుంటూ లేచి నిలుచుంది.

"ప్రభుదాస్, యం. ఏ. ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్..." అని.

"అమ్మకు చెప్పు. మనింటికి అతిథి వచ్చారని..." జానీతో చెప్పారు.

భోజన సమయానికి స్నానం ముగించి ఎర్రముక్కల తెల్ల ఫుల్‌వాయిల్ చీర – ఎరుపురంగు బ్లౌజు వేసుకొని ఆరి ఆరని జుట్టుకు రిబ్బన్ కట్టి వచ్చింది. మెరుగు పెట్టిన బంగారంలా వుంది జానెట్.

అతను 'ఆఫీసర్' అనే అహంభావం లేకుండా ఎంతో అణకువతో నెమ్మదిగా మాట్లాడుతూ త్రేనుపు వచ్చినా – తుమ్ము వచ్చినా – నీళ్లు త్రాగినా – పండుతిన్నా 'ప్రెయిజ్ ద లార్డ్' అంటున్నాడు.

ఆ చిన్న వయస్సులో అతనికి అబ్బిన దైవభక్తికి పెద్దలందరూ ముచ్చటపడ్డారు.

ముప్పయి సంవత్సరాలు దాటిపోయిన ప్రభుదాస్ బ్రహ్మచారి అని తెలుసుకొంది జానెట్.

'ఇతనికి ఇంకా పెళ్లికాలేదు ఎందుకో' అనుకొంది.

అతి నిశ్శబ్దంగ – మితంగ భోజనం చేసిన జానెట్ మంచిలక్షణాలున్న అమ్మాయిగా కనబడింది ప్రభుదాస్‌కి.

భోజనం ముగించి ప్రార్థన చేసుకొని లేచాడు. జోసఫ్ రెడ్డి యిచ్చిన సిగరెట్

**కుక్క గొడుగు కాన్సర్‌కి దివ్యౌషధం !**

కాన్సరు రోగం మీద శాస్త్రవేత్తలంతా విరుచుకుపడుతున్నారు. ''కనాటక్ క'' అనే వో రకం కుక్క గొడుగులు యీ వ్యాధికి దివ్యౌషధమని వీరు కనిపెట్టారట. దీనితో చేసిన మందువల్ల కడుపులోని, ఊపిరితిత్తులలోని (తత్సంబంధమైన) కాన్సరు నివారణవుతుందట.

**భయంకరుడు !**

హెర్ట్ ఫోర్డ్ షైర్‌కు చెందిన 17 ఏళ్ల కాలిన్ బేకన్ అనే వో కుర్రాడు వో కారు దొంగతనంచేసి అంతతో ఆగక వో రెండు యిళ్లకు నిప్పెట్టి తగలపెట్టి, అంతతోనూ ఆగక రోడ్డు మీదున్న వో రెండు మోటారుసైకిళ్ళకు కూడా నిప్పంటించి అప్పటికీ కసి తీరని వాడిలా వో చర్చికి కూడా నిప్పంటించాడట. ఇతను మొట్టమొదట తగలబెట్టిన రెండిళ్లు ఆతని స్నేహితులవట. ఈతను మొత్తం 23,000 (పౌనులు) ధన,వస్తు, వాహనాలను నాశనం చేసినట్లు తేలిందట. ఇంతేగాక యీతని మీద యిలాటివి మరో పన్నెనిమిదినేరాలు కూడా వున్నాయట. వీటన్నిటికీ ''వాద్దూ యీ నే'' అని కోర్టు అంటే కాలిన్‌బేకన్ కన్నీరు విడిచాడట. జడ్జిగారు తల పంకించి, యీ కుర్రాడు భయంకరుడని, నగరంలో వుండటం శ్రేయోదాయకం కాదని తీర్పు చెప్పి ఆతన్ని జైలుకు సాగనంపాడట!

**ముగ్గుర్ని బాదిన యువకుడు**

లండనులో సెప్టెంబరు ఎనిమిదో తేదీ రాత్రి వో సిటీ బస్సులో ప్రయాణం చేస్తున్న జేమ్స్ బెయిలీహాగ్స్ అనే 19 ఏళ్ల యువకునికి, బస్ కండక్టరుకు ఏవో పేచీ వచ్చిందట. దాంతో జేమ్స్ విజృంభించి కండక్టరు మార్టిన్ క్రెబ్‌ను డ్రయివరు ఫ్రెడ్‌మారిస్‌నూ చితకబాది, అంతతో ఆగక అడ్డొచ్చిన రాబర్ట్ కాస్లింగ్‌లనే పోలీసు కానిస్టేబుల్ని కూడా ముఖం పచ్చడయ్యేలా బాదాడట. ఈ నేరాలకు కోర్టు జేమ్స్‌కు మూడు నెలల కారాగార శిక్ష విధించిందట. శహబాష్. అక్కడా వుందా! నైనాట్!

**రక్తంతో విషం కొని**
**ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగి**

త్రిచూరుకు పదిహేను కిలో మీటర్ల దూరంలో ఉన్న కోడకార గ్రామానికి చెందిన 25 ఏళ్ల యువకుడొకతను నిరుద్యోగాన్ని భరించలేక, ఉద్యోగం రాక, చివరికి చనిపోదామనుకున్నా గుక్కెడు విషం కొనుక్కోడానికి పైసా కూడా చేతిలో లేక, ఆఖ్రే ఆలోచించి 21వ తేదీన త్రిచూర్ బ్లడ్ బ్యాంకులో రక్తం అమ్ముకుని ఆ రక్తం అమ్మగా డబ్బుతో విషం కొనుక్కొని తాగి, ఆత్మహత్య చేసుకున్నాడట. ఇతని శవం వో సత్రం ఆవరణలో దొరికిందట. ఈ విషయమంతా ఆతని జేబులో దొరికిన వో ఉత్తరంలో ఉందట.

---

కాదుగదా – అహల్య అందించిన వక్కపొడి కూడా వేసుకోలేదు. అతనికి వున్న మంచి లక్షణాలకి నోటిసెద వ్రేలు వుంచుకున్నారు.

ఏపనైనా ప్రార్థనతో మొదలుపెట్టి – ప్రార్థనతో ముగిస్తాడని – అతని మంచితనం ఆ నోట ఆ నోట విన్నారు. పైగ, తమ మతస్థుడేగాక కులస్థుడని తెలుసుకొని జోసఫ్ రెడ్డిగారు సంతోషించారు. సంతోషంతోనే సరిపెట్టక బంధుత్వం కలుపుకోవాలనుకున్నారు.

జానెట్ చూపులకు బాగుంది. మంచి అలవాట్లు - భయ భక్తులలో పెంచినట్లు మంచిపిల్ల. ఏ గాలి కబుర్లు కూడ జానెట్ పైన వినపడలేదు. ఇన్ని రోజులు, ఆడవాళ్ల మీద నమ్మకంలేక పెళ్లి చేసుకోలేదు.

''ఇక యింతకంటె మంచి పిల్ల నీకు దొరకదు. ఈ పిల్ల మంచిది. నీవు చేరదీయి అని నీకు గాబ్రియేలు దూత చెప్పదు. ఎందుకంటే నీవు జోసఫ్(మేరీ మాత భర్త) వి కాదు.'' అని ఆత్మీయులు, స్నేహితులు చెప్పారు.

జానెట్ తనకంటూ ఓ అభిప్రాయం – ప్రేమ ఎవరిమీద ఏర్పరచుకోలేదు. 'వివాహ బంధాలు ముందే స్వర్గలోకంలో నిర్ణయింపబడుతాయట' అనుకొని తల్లి – తండ్రి చెప్పినట్లు ప్రభుదాస్‌తో మూడుముళ్ళు వేయించుకొంది.

దవళ వస్త్ర మేలి ముసుగులో దేవదూతలా వుందని పెళ్ళికి వచ్చిన వారు అన్నారు

* * *

'ప్రభు' అని భర్తని నోరారా పిలుస్తుంది జానెట్ మూడు నెలలు మూడు క్షణాల్లా గడవకపోయినా ఆ కాలం ఆనందంగానే గడిచింది

మాటిమాటికి 'ప్రైజ్ ది లార్డ్' అనే ప్రభుదాస్ జడపదార్థమేమో! భక్తే గాని రక్తి తెలియదేమో' మామూలు మనిషి ఆశించే ప్రేమానురాగాలు తాను పొందలేనేమో అని తలచింది. కాని అంత భక్తివున్న మనిషికి అంతటి రసిక హృదయం వుందని వూహించలేదు దేవుడి పటం చూడటానికి బిడియపడే సమయంలో 'ప్రైజ్ ది లార్డ్' అంటుంటె గిలిగింతలు పెట్టినట్లు నవ్వు కలిగేది. నవ్వుకి కారణం చెప్పలేక సతమతమైపోయేది. త్రాగుబోతు భర్తతో వేగటం కష్టం. భక్తిపిచ్చి వున్నవారితో వేగటం మరీ కష్టమైనా కష్టమనిపించదు.

క్రొత్త కాపురం సాగించే ప్రయత్నంలో సంబరంగావుంది జానెట్. ఆరోజు ఆదివారం మల్లెపువ్వులా తయారై భర్త ప్రక్కన నిలిచింది. తనకంటే అతను రెండు అంగుళాలే ఎత్తు

''జానీ మీ ఆయన తల పలుచగా వుంది. కొద్దిరోజుల్లో బట్టతల అవుతుందేమో! జాగ్రత్తపడు.''అని స్నేహితులు అల్లరిచేశారు

పెళ్లి కాకముందు అతనిలో ఎన్నో వంకలు కనిపించాయి. అతని బహిరంగ ప్రార్థన, కొన్ని చేష్టలు కృత్రిమంగా అనిపించేవి. ఇప్పుడు 'భర్త' అన్న పదం అన్ని తప్పులు కప్పేసింది.

'దురలవాట్లు వుంటే విచారించాల్సింది. కాని భక్తి ఎక్కడ వుంటుందో అక్కడే దేవుడు వుంటాడు. దేవుడే నీకు తోడు'' అని జానెట్ నాన్న చెప్పారు.

కొత్త మనిషితో కాపురం– అతని అలవాట్లతో యిమడలేక యిబ్బందిగావున్నా హిందూ దేశపు స్త్రీ – తనను తాను భర్తకనుగుణంగ మలుచుకుంటానికి ప్రయత్నించింది.

ఏ ఆదివారం నాడైనా ఇంత పెందరాడే లేచిందా !

ప్రార్థనా మందిరంలో భర్త ప్రక్కనే కూర్చుంది జానెట్.

ప్రార్థన ముగిసింది. చివరలో మతగురువు చెప్పారు ''ప్రభు రాత్రి భోజనానికి సిద్ధపడి వచ్చినవారు వుండవచ్చు'' అని ప్రకటనచేశారు.

కొందరు లేచిపోయారు. జానెట్ కూడా నెమ్మదిగ లేచింది. ప్రభుదాస్ కూర్చోమన్నట్లుగా కళ్లతోనే చెప్పాడు. మృదువుగ నవ్వి బయటకు వచ్చి చెట్టు క్రింద నిలుచుంది.

యేసుక్రీస్తు సిలువ వేయబడతారనగా పస్కాపండుగ రాత్రి, క్రీస్తు ఒక రొట్టెను పట్టుకొని ఆశీర్వదించి విరిచి ఆయన శిష్యులకిచ్చి - ఇది నా శరీరమని చెప్పెను తరువాత ద్రాక్షారసపు గిన్నెను పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెప్పి వారికి త్రాగనిచ్చి ''ఇది అనేకుల కొరకు చిందింపబడుచున్న

నా రక్తము" అని తనను జ్ఞాపకము చేసుకోటానికి అది చేయుమని యేసు క్రీస్తు చెప్పెను.

అది ఆచారంగా దేవునిఎదుటగాని-యింటి వద్దగాని — మత గురువు వద్ద గాని తాను చేసిన పాపాలు వప్పుకొని క్షమింపబడినట్లు తన మనస్సు పవిత్రంగ వున్నదన్న నమ్మకం కలిగిన మీదట పాస్టరు ప్రార్థించి యిచ్చిన ద్రాక్ష రసాన్ని మహాప్రసాదంగ సేవిస్తారు.

బయటికి వచ్చిన ప్రభుదాస్ "ప్రభు రాత్రి భోజనం ఎందుకు తీసుకోలేదు" అన్నాడు.

"నే నెప్పుడు తీసుకోలేదు. తీసుకోవాలని పించలేదు. ఎవరి అభిప్రాయాలు వారివి. మనుష్య మాత్రులు బ్రతికినంత కాలం ఎవో తప్పులు చేస్తునే వుంటారు. ఆయన క్షమిస్తూనే వుండాలి. "నీతిమంతులు ఎవ్వరు లేరు. నీతి గల పురుషుడు 'దేవుడు' ఒక్కరే అని క్రీస్తు చెప్పనే చెప్పారు." అని నవ్వుతూ అంది.

మౌనంగా ఇంటికి వెళ్లారు. వెళ్తూనే చాప పరచి బైబిల్ పట్టుకొని "జానెట్ — నీవు నీ పాపాలు భగవంతుని ఎదుట ఒప్పుకో నీ పాపాలు క్షమింపబడిన తర్వాతనే భోజనం చేద్దాం' అన్నాడు. తల మీద ముసుకు వేసుకొని భర్త ఎదుట కూర్చుంది. ప్రభుదాస్ మోకాళ్లని బిగ్గరగా గొంతు ఎత్తి "ప్రభువా! ప్రభువా! నేను పాపిని. నా పాపాలు క్షమించు అంటూ అతను చేసిన పాపాలు ఆవేదనగా కురిపిస్తూ విలపించాడు.

## కుక్కతోక

అతను చేసిన పాపాలు ఒక్కొక్కటి వింటుంటే జానెట్ కన్నులు వాటంతట అవే తెరుచుకున్నాయి.

చిన్నప్పుడు ఇంటా బయటా చేసిన దొంగపనులు — పలికిన చెడ్డమాటలు — వయస్సొచ్చిన తర్వాత పాలు పోయటానికి వచ్చిన అమ్మాయిని నలుగురు స్టూడెంట్సుతో కలిసి ఎలా అనుభవించారో! తాగుడు, జూదం వ్యభిచారం — ఆ పాపాలన్నీ దేవుడా! నారక్షకా నీముందుంచాను క్షమించవయ్యా' అన్నాడు.

పశ్చాత్తాపంతో అతని కళ్లు వర్షించాయి! అతను కళ్ళు విప్పాడు. అతని తప్పులన్నీ క్షమించి దరి చేర్చుకునే ప్రేమస్వరూపిణిలా దయగా చూస్తున్న జానెట్‌ని చూశాడు. కన్నీళ్ళు తుడుచుకొని బైబిల్ చేతికి ఇచ్చి "నీ పాపాలు దేవుని ఎదుట కుమ్మరించు" అన్నాడు మెల్లిగా.

అతనిలా ఏమిచేసిందో జ్ఞాపకం తెచ్చుకోవాలని ప్రయత్నించింది. దొంగతనం ఎప్పుడు చేయలేదు. సరికదా — ఆ తలంపే రాలేదు. అబద్ధపు మాటలలో తలి — తండ్రులను మోసం చేయలేదు. ఆ అవసరం ఎప్పుడు రాలేదు. నరహత్య చేయలేదు. అబద్ధ సాక్ష్యం ఎప్పుడు చెప్పలేదు ... మరింక తానేమి చేసింది? అతనిలా పనివాళ్లతో — పాలు— పండ్లు అమ్మేవాళ్లతో వ్యభిచారం అసలే చేయలేదు. అలా చేస్తారనికూడా తెలియదు.

మౌనంగ వున్న జానెట్‌ను గద్దించాడు.

"వూ.. ఒప్పుకో!"

"ఏం చేసినట్లు జ్ఞాపకం లేదు" అంది.

నమ్మలేనట్లు చూస్తూ "ఏ...మీ చేయలేదా"

"ఆ...గుర్తువచ్చింది. చందా వేయమన్న డబ్బులో సగం — చర్చిబయట వుండే బీద వాళ్ళకి వేసి సగం జీడీలు కొనుక్కున్నా...!"

ఏదో ఒకటి చెప్తేగాని వదిలేలాలేడు. ఒక వైపు ఆకలి దహిస్తుంది.

"ఏమి చెడ్డపనులు చేయిలేదూ!... ఎవర్ని ప్రేమించలేదు" అన్నాడు, జానెట్ ముఖంలోకి గుచ్చి చూస్తూ.

అప్పుడు గుర్తుకు వచ్చింది జానెట్‌కు, డేవిడ్ సంగతి.

"ప్రక్కింటి డేవిడ్‌ని పెళ్లి చేసుకుందా మనుకున్నాను"

మిడిగుడ్లుపెట్టి చూస్తున్న ప్రభుదాస్‌ని ఎలా అర్థం చేసుకోవాలో తెలియటం లేదు.

"ఎందుకు అనుకున్నావు?"

"... ... ... ..."

"ఉత్తరాలు వ్రాశావా"

"లేదు"

"ఏం?"

"అతను వ్రాయలేదు... నేను వ్రాయలేదు. వూరికే అనుకున్నాను".

ఇక ఆరోజు భోజనంలేదు. ప్రార్థన లేకుండానే గడిచిపోయింది.

* * *

పుట్టింటికి తిరిగివచ్చిన జానెట్‌ను అడిగింది అహల్య

"ఏమ్మా! జానీ! వచ్చావు!" అని.

"మొగుడు వదిలేసిన ఆడది మరెక్కడికి పోతుంది?" అని తల్లినేప్రశ్నించి తనగదిలోకి వెళ్లింది.

ఆరోజు ఆదివారంకాదు. కాని విశ్రాంతిగా పడుకొంది జానెట్. ఇక అన్ని రోజులు ఆదివారాలే!

తనను చూస్తూ తోకాడిస్తూ వచ్చిన 'రఫ్' తోక పట్టుకొని నవ్వుతూ బిగ్గగా అంది. "అమ్మా! కుక్కతోక."

అహల్య, జానీ దేనిగురించి అన్నదో వూహిస్తూ వుండిపోయింది.

